సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



మడకశిరరూరల్: రేకులకుంటలో పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



గోరంట్ల: పాలసముద్రంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- చంద్రబాబువి కుట్ర రాజకీయాలు
- ఆయన మాటలను నమ్మి మోసపోవద్దు
- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

మడకశిరరూరల్: మండల పరిధిలోని ఆర్ అనంతపురం సచివాలయం పరిధిలోని రేకులకుంట గ్రామంలో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ర్యాలీగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కుటుంబ సభ్యులకు పథకాల లబ్ధిని వివరిస్తూ.. బుక్‌లెట్లను అందించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు బాబిరెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ అంజినమ్మ, తాలుకా బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మప్ప, పంచాయతీ కన్వీనర్లు వెంకటేష్, శివగంగప్ప, హనుమక్క, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రయాదవ్, ఎంపీటీసీ లక్ష్మన రసమ్మ, వివిధ కమిటీ నాయకులు కొల్లప్ప, నర్సేగౌడు, హరీష్, నర్సారెడ్డి, గంగాధర్‌గౌడు, నరసింహప్ప, సత్యనారాయణ, మూర్తి, వెంకటేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

మడకశిర: రాష్ట్రంలో వైఎస్ జగన్‌పాలనకు ప్రజా మద్దతు పూర్తి స్థాయిలో ఉందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. జగనన్నే మా భవిష్యత్ మెగా సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక ఆర్‌అండ్ బీ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 87,230 కుటుంబాలు ఉండగా.. ఇందులో 76,568 కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొని వైఎస్ జగన్ పాలనకు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. 83.19 శాతం ప్రజలు వైఎస్ జగన్‌కు మద్దతు తెలిపినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజగౌడ్, నగరపంచాయతీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ ఫథకాలు

గోరంట్ల: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ, ఎస్సీ, బీసీ కాలనీల్లో సర్పంచ్ చిన్న గంగప్ప, ఎంపీపీ ప్రమీల నేతృత్వంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి.. పేదల సంక్షేమం కోసం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మేనిఫెస్టోలోని 98 శాతం హామీలన్నీ జగన్ నెరవేర్చారని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. గత టీడీపీ హయాంలో పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు పచ్చచొక్కాల వారికే దక్కేవన్నారు. పేదలకు రేషన్ కార్డుతో పాటు సామాజిక భద్రత పింఛన్లు, ఇతర ఫథకాలు కావాలంటే జన్మభూమి కమిటీలకు కప్పం కట్టాల్సిన దుస్థితి ఉండేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. వలంటీర్ల ద్వారా అర్హులను గుర్తించి, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్బీకే ప్రారంభోత్సవం..

పాలసముద్రం గ్రామంలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోస కేంద్రాన్ని ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే శంకరనారాయణ ప్రారంభించారు. అలాగే బీసీ కాలనీలో రూ.10 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జయరాం నాయక్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్ సాహెబ్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, రాము, గోవిందరెడ్డి, నరసింహ మూర్తి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం జోరు



ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్

పావగడ: వైఎన్ హొసకోటలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. జేడీఎస్ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. తనను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతానని పేర్కొన్నారు. మరో వైపు ఎమ్మెల్యే వెంకటరమణప్ప హోబళి పరిధిలోని ఆర్టీ రొప్ప, దళవాయిపాళ్యం, భీమనకుంటె, కుణిహళ్ళి, పోతగానహళ్ళి తదితర గ్రామాల్లో జోరుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్‌ను మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు లాయర్ భగవంతప్ప, మానం వెంకటస్వామి, శంకరరెడ్డి, ఎస్‌టీ నాగరాజు, ఎన్ఆర్ అశ్వర్థకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు 428 మంది హాజరు

మడకశిర: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 487 మంది విద్యార్థులకు గాను 428 మంది పరీక్షకు హాజరయ్యారు. 59 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి నరసయ్య తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ అధికారులుగా జ్యోతిర్మయి, సాయి ప్రసాద్, సునీత, రాధిక వ్యవహరించారు.

6వ తేదీ వరకూ ఆధార్ క్యాంపులు

సోమందేపల్లి: మండల కేంద్రంలోని సచివాలయం 1, 3తో పాటు పందిపర్తి గ్రామంలో వారం రోజుల పాటు ఆధార్ క్యాంపులు కొనసాగుతాయని ఈఓఆర్డీ నాగరాజు రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మే 6వ తేదీ వరకు క్యాంపులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ



గణేష్

హిందూపురం టౌన్: పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల విద్యార్థి గణేష్ జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటాడు. శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 94.87 స్కోర్‌తో జాతీయ స్థాయిలో 16,797 ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠరెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ మంగమ్మ

పెనుకొండ రూరల్: మండలంలోని మునిమడుగు ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్సీ సానిపల్లి మంగమ్మ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థ నారాయణ, వైస్ ఎంపీపీ చంద్రకళ, స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పెనుకొండ రూరల్: మండలంలోని అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య (48) అనారోగ్యంతో బాధపడతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మంగమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, పొగాకు రామచంద్ర, బైపు రెడ్డి, నీరుగంటి వెంకటరాముడు పాల్గొన్నారు.

'మున్సిపాలిటీలో అవినీతికి ఆస్కారం లేదు'



హిందూపురం: సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

హిందూపురం: మున్సిపల్ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. కౌన్సిల్‌లో పలు అంశాలపై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అవినీతికి ఆస్కారం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా పాలన సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల కమిషనర్ బదిలీ కావడం వల్ల వార్డుల్లో, రైల్వే రోడ్డు పనులు కొంత నిలిచిపోయాయన్నారు. ఇప్పుడు కమిషనర్ వచ్చిన తర్వాత పనులు వేగవంతం అవుతున్నాయన్నారు. కౌన్సిల్ సభ్యులందరి అంగీకారంతోనే పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. వైస్ చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమాలకు పరిమితమై హిందూపురం ప్రజలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.

కమిషనర్, కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

మడకశిర: మున్సిపల్ సాధారణ కౌన్సిల్ మీట్ శనివారం గందరగోళం మధ్య జరిగింది. ఈ కౌన్సిల్ మీట్‌కు చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ అధ్యక్షత వహించారు. 13వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ సుజాత తమ వార్డులోని సమస్యలను పరిష్కరించడంలో కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కౌన్సిల్ హాల్‌లో నేలపై కూర్చుని నిరసన తెలిపారు. అదే విధంగా పట్టణంలో లేఔట్ల విషయంలో కూడా పలువురు కౌన్సిలర్లు అధికారులతో వాదనకు దిగారు. సమావేశంలో వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

జగనన్న పాలనపై సంతృప్తి

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



విజయోత్సవ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: జగనన్న పారదర్శక పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1.10 కోట్ల కుటుంబాలు తమ మొబైల్స్ నుంచి మిస్డ్‌కాల్స్ ఇచ్చి జగనన్నను ఆశీర్వదించిన సందర్భంగా శనివారం హిందూపురం వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఎమ్మెల్సీ బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్, సద్భావన సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, మెయిన్ బజార్, చిన్నమార్కెట్ మీదుగా బెంగళూరు రోడ్డులోని ఆర్‌కె ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 86,226 కుటుంబాలు ప్రజా సర్వేలో పాల్గొని, 76 వేల మంది మిస్డ్‌కాల్స్ ఇచ్చారని తెలిపారు. పురంలో కంచుకోట కూలిపోయి.. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో రెండు సార్లు గెలిపిస్తే ప్రజలకు మంచి చేయలేదన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోలేవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

రొద్దం: వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ అనంతచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో హౌసింగ్ డే నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనంతచారి, హౌసింగ్ ఏఈ ఖాజామైనుద్దీన్ మాట్లాడుతూ.. పునాదుల వరకూ నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు త్వరలోనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కోరారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభం

లేపాక్షి: స్థానిక వీరభద్రస్వామి దేవాలయానికి సమీపంలో దాతల సహకారంతో నిర్మించిన అన్నదాన సత్రంలో శనివారం కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నారాయణ స్వామి, సర్పంచ్ ఆదినారాయణ, తహసీల్దార్ బాబు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'



హిందూపురం: ఇస్లాంపురంలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న చౌకూరు మధుమతిరెడ్డి

రొళ్ల/మడకశిరరూరల్/హిందూపురం/పరిగి/పెనుకొండ/పెనుకొండ రూరల్: రొళ్ల మండల పరిధిలోని రంగనపల్లి, రొళ్ల సచివాలయం-1, గుడ్డగుర్కి తదితర గ్రామాల్లో శనివారం 'జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ అనిత, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, ఎంపీటీసీ సౌమ్య, నాయకుడు నాగేంద్ర తదితరులు ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లు అతికించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతం కావడంతో మడకశిర మండలం రేకులకుంట గ్రామంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి నాయకులతో కలిసి విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. హిందూపురం మండలం కిరికెర పంచాయతీలోని ఇస్లాంపురంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నంజప్ప, ఎమ్పీటీసీ కృష్ణవేణి, రంగనాథ్, తిమ్మారెడ్డి, సుబ్బిరెడ్డి, మాజిద్, సుధాకర్, బేబిజాన్, రామాంజినమ్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. పరిగి, సీతారాంపురం కాలనీ, మోదా, ఎం చెర్లోపల్లి, కోనాపురం, వంగలపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇళ్ల యజమానుల అనుమతితో డోర్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ నరసింహమూర్తి, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీలు చంద్రారెడ్డి, రామాంజి, నారాయణరెడ్డి, అంజి, మాజీ ఎంపీపీ గోవిందప్ప, నాయకులు శివశంకర్ పాల్గొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు ముగింపు కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నగర పంచాయితీ కేంద్రంలో శనివారం వైఎసార్‌సీపీ నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండల, టౌన్ కన్వీనర్లు నాగలూరు బాబు, బోయ నరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్, ముఖ్య నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రామచంద్ర, కొండలరాయుడు, శ్రీకాంత్ రెడ్డి, బాబు, శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, పాదయాత్ర నటేష్, సిక్బతుల్లా, ప్రకాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, క్రిష్ణ, నేమతుల్లా, మున్నీర్, ఫరీద్, నారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జేడీఎస్‌లో చేరిక

పావగడ: స్థానిక కేఆర్‌పీపీ నాయకురాలు దీపు రాఘవేంద్ర శనివారం జేడీఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జేడీఎస్ నాయకులు తిమ్మారెడ్డి, చన్నమల్లయ్య, చెన్నకేశవరెడ్డి ఆమెకు పార్టీ కండువా వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల ఆమె కేఆర్‌పీపీలో చేరి ఆ పార్టీ అభ్యర్థి నేరళకుంటె నాగేంద్ర నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నారు. అంతలోనే ఆమె జేడీఎస్‌లో చేరి కేఆర్‌పీపీకి షాక్ ఇచ్చింది.

కర్ణాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు: మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారి మొరంపల్లి క్రాస్‌లో శనివారం ఓ వ్యక్తి 96 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. నిందితుడు ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయాడన్నారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఆలయాన్ని దేవదాయ శాఖ పరిధిలోకి చేర్చాలి

అమరాపురం: మండల కేంద్రంలోని పురాతన ప్రసన్న లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దేవదాయ శాఖ పరిధిలోకి చేర్చాలని అర్చకుడు శ్రీనిధి భట్టాచార్యులు కోరారు. ఈ ఆలయానికి సంవత్సరానికి రూ.5 నుంచి 6 లక్షల వరకూ ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, దీనికి సంబంధించిన భూమి, దుకాణాలు, కళ్యాణ మంటపాన్ని దేవదాయశాఖ అధికారి నరసింహమూర్తి పరిశీలించారు. కార్యక్రమంలో శ్రీనివాస గుప్తా, సిద్ధప్ప, జేకే మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌లో నగదు చోరీ

చిలమత్తూరు: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఓ సూపర్ మార్కెట్‌లో శుక్రవారం అర్ధరాత్రి రూ.35 వేల నగదును దుండగుడు అపహరించుకెళ్లాడు. సూపర్ మార్కెట్ షట్టర్‌ను పగులగొట్టి లోపలికి ప్రవేశించిన వ్యక్తి క్యాష్ కౌంటర్‌లో నగదు దోచుకెళ్లాడు.. ఉదయం సూపర్ మార్కెట్‌కు వచ్చిన యజమాని అశోక్‌రెడ్డి, దొంగతనం జరిగినట్లు సీసీ కెమెరాల ద్వారా నిర్ధారించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

విద్యుత్ తీగల స్వాధీనం

సోమందేపల్లి: మండలంలోని మంచేపల్లి వద్ద రెండు రోజుల క్రితం విద్యుత్ తీగలు చోరీకి గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో శనివారం ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. చోరీకి గురైన విద్యుత్ తీగలను స్వాధీనం చేసుకున్నారు. గుడిపల్లికు చెందిన ఐదుగురు చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

దేవేగౌడ ఇంటి వరకూ పాదయాత్ర

పావగడ: స్థానిక జేడీఎస్ అభ్యర్థి కేఎం తిమ్మరాయప్ప గెలుపును ఆకాంక్షిస్తూ తాలూకాలోని కడపలకెరె గ్రామానికి చెందిన సుబ్బరాయప్ప, మంజుల దంపతులు బెంగళూరులోని పద్మనాభ నగర్‌లో నివాసముంటున్న మాజీ ప్రధాని దేవేగౌడ ఇంటి వరకూ శనివారం పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో జేడీఎస్ నాయకులు సాగడు వెంకటేశ్, నాని, సురేంద్ర, శాంతి మెడికల్స్ దేవరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులతో భూగర్భ జలాల వృద్ధి

రొళ్ల: చెరువులు, చెక్ డ్యాంలతో పాటు కుంటలు, కట్టలు తదితర ప్రదేశాల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని ఏపీడీ జయసింహ పేర్కొన్నారు. శనివారం టీడీపల్లి సమీపంలో జరుగుతున్న పూడికతీత పనులను ఎంపీడీఓ రామారావుతో కలిసి పరిశీలించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి వంద రోజుల పని దినాలు కల్పించడానికి క్షేత్రసహాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్ట ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంపకానికి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు పాల్గొన్నారు.